మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 52
పేజీలు : 3

మంగళవారం 09 సెప్టెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

- పరువునష్టం పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

**టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్ బ్యూరో:**




సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా దాఖలైన పరువు నష్టం దావా కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టేవేసింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీనిపై రాష్ట్ర బీజేపీ పరువునష్టం పిటిషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేసింది. ఇరు పక్షాల వాదనలు విన్న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది.గతంలో ఇదే విషయమై బీజేపీ పిటిషన్‌ను హైకోర్టు కూడా డిస్మిస్ చేసింది. అయితే హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో బీజేపీ సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా





## అభ్యర్థుల బలాబలాలు ఎలా ఉన్నాయంటే

## గెలుపు అవకాశం ఎవరికి ఉందంటే

**టి మీడియా, సెప్టెంబర్ 8, ఢిల్లీ బ్యూరో :**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఎన్నిక కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. రేపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, సాయంత్రం ఆరు గంటలకు లెక్కింపు జరగనుంది. లెక్కింపు పూర్తికాగానే ఫలితాలను వెలువరించనున్నారు. ఈ ఎన్నికకు దూరంగా ఉంటామని ఇప్పటికే బీఆర్ఎస్, బీజేడీలు ప్రకటించాయి.

### రాధాకృష్ణన్- సుదర్శన్

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి స్థానాన్ని భర్తీ చేసేందుకు మంగళవారం జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం జరగనున్న ఈ ఎన్నికలో ఎన్?డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఓటింగ్‌ను ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు చెప్పాయి. ఈ ఎన్నికలో ప్రధాని తొలి ఓటు వేయనున్నట్లు తెలిపాయి. పార్లమెంట్ భవనంలో రహస్య ఓటింగ్ విధానంలో జరిగే పోలింగ్‌లో ఉభయ సభల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం 6 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఫలితాలను ప్రకటించనున్నారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ తమ పార్టీకే ప్రాధాన్యం ఇస్తారు. క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశము కూడా ఉంటుంది. దీంతో అధికార ఎన్?డీఏ పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

### అభ్యర్థుల బలాబలాలు

ఎలక్టోరల్ కాలేజీ విషయానికి వస్తే, లోక్‌సభలో 542 మంది సభ్యులు, రాజ్యసభలో 239 మంది సభ్యులు కలిసి మొత్తం 781 మంది ఉన్నారు. ఇందులో ప్రతి సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే ఉంటుంది. మెజార్టీ మార్కు 391 కాగా, అధికార ఎన్?డీఏ కూటమికి ఇప్పటి వరకు 425 సభ్యుల బలముంది. 11 మంది సభ్యులున్న వైసీపీ పార్టీ ఎన్?డీఏకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించడంతో మెజార్టీ పెరిగింది. దీంతో ఎన్?డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపు ఖాయంగానే కనిపిస్తోంది. అటు విపక్షాల ఇండియా కూటమికి 324 మంది బలముంది. కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా విపక్ష అభ్యర్థి విజయానికి దూరంగానే కనిపిస్తుంది.

### ఎన్నికకు దూరంగా బీఆర్ఎస్, బీజేడీ

మరో వైపు ఈ ఎన్నికకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్‌తో పాటు బిజు జనతాదళ్ (బీజేడీ) ప్రకటించాయి. దీంతో బీఆర్ఎస్ నలుగురు, బీజేడీ ఏడుగురు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం లేదు. శిరోమణి అకాలీదళ్, జోరమ్ పీపుల్స్ మూమెంట్ -మిజోరం లాంటి పార్టీలకు ఒక్కో సభ్యుడు మాత్రమే ఉన్నారు. విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు పది మంది ఎంపీలు ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించినప్పటికీ, ఎంపీ స్వాతి మాలివాల్?కు ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో, ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎవరివైపు మొగ్గు చూపుతారనే విషయంపై ఆసక్తి నెలకొంది.

**మాక్ డ్రిల్ :** మరోవైపు ఎన్నిక ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఎన్?డీఏ, ఇండియా కూటమిలు తమ ఎంపీలతో వేర్వేరు సమావేశాలు నిర్వహించాయి. సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో తమ ఎంపీలతో భేటీ నిర్వహించి ఈ ఎన్నికలో ఓటు వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను సభ్యులకు ఇండియా కూటమి వివరించింది. సమావేశం అనంతరం వారికి మాక్ పోల్ నిర్వహించారు. తమ కూటమి బలంగా ఉందని ప్రతిపక్షాలు పూర్తిగా ఐక్యంగా ఉన్నాయని విపక్ష ఎంపీలు అన్నారు. మోజార్టీ మార్జిన్ తక్కువగా ఉందని, అందువల్ల తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తప్పుడు ఓటింగ్ జరిగే అవకాశం లేకుండా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.

### పార్టీలకు అతీతంగా! :

పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ విజ్ఞప్తి చేశారు. వంద శాతం ఈ ఎన్నికల్లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేసిన ఆయన, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ప్రతి ఒక్కరూ దేశం పట్ల మాత్రమే ఆసక్తి చూపుతున్నారని వ్యాఖ్యానించారు.

## నల్గొండ ప్రజల కోసమే మూసీనది ప్రక్షాళన

- సీఎం రేవంత్‌రెడ్డి
- గోదావరి తాగునీటి పథకానికి శంకుస్థాపన

**టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్ బ్యూరో :**



నల్గొండ ప్రజల కోసమే మూసీనది ప్రక్షాళన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అక్కడి ప్రజలు కోరారని చెప్పారు. ఎవరు అడ్డు వచ్చినా ఈ పథకం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సమస్యలు సృష్టించినప్పుడు సమన్వయంతో ముందుకెళ్తామని వివరించారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. హైదరాబాద్?లోని ఉస్మాన్‌సాగర్ వద్ద గోదావరి ఫేజ్ 2, 3 తాగునీటి పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులను చేపట్టనున్నారు.రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ వాటా 40 శాతం, కాంట్రాక్టు కంపెనీ 60 శాతం నిధులతో ఈ పథకం అమలుకానుంది. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా గోదావరి ఫేజ్ 2, 3 తాగునీటి పథకాన్ని చేపడుతున్నారు. జలమండలి అధ్వర్యంలో నిర్మించిన 16 రిజర్వాయర్లను సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించారు.

### హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికే

గోదావరి నది జలాల ద్వారా హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికి ఫేజ్-2, 3 పనులకు శంకుస్థాపన చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. హైదరాబాద్ దాహార్తి తీర్చడానికి గోదావరి నది జలాల తాగునీటి పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఆనాడు నిజాం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారని పేర్కొన్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించడానికే మాజీ మంత్రి పి.జనార్దన్? రెడ్డి పోరాటాలు చేశారని గుర్తుచేశారు. రోజురోజుకి హైదరాబాద్ పరిధి విస్తరిస్తోన్న నేపథ్యంలో కృష్ణా జలాలను తరలించడం ద్వారా హైదరాబాద్? దాహార్తిని తీర్చవచ్చని ఆనాటి పాలకులు ఆలోచన చేశారని అన్నారు. వైఎస్ఆర్? పాలనలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌కు నీటిని తరలించినట్లు పేర్కొన్నారు.గోదావరి జలాలతో హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వల్లనే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగిందని ఆక్షేపించారు. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని బీఆర్?ఎస్?ను ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్?ను కలిసి ఆదిలాబాద్?లోని తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై చర్చిస్తామని తెలిపారు. మూసీనది ప్రక్షాళన జరగకుండా

మిగతా 3లో..

## తెలంగాణలో అప్పటి వరకు వానలే వాచ్చరించిన వాతావరణశాఖ



**టి మీడియా, సెప్టెంబర్ 8, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణలో ఈ నెల 12 వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర గుజరాత్, నైరుతి రాజస్థాన్ మీదుగా ఉన్న వాయుగుండంతో అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. మధ్యప్రదేశ్ మీదుగా ఛత్తీస్‌గఢ్ వరకు సగటు సముద్రమట్టానికి 3.2 కిలోమీటర్ల నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ దక్షిణం వైపునకు వంగి ఉందని పేర్కొంది.వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, కోస్తాంధ్ర తీర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి .31 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని వాతావరణశాఖ తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుంటాయని హెచ్చరించింది. మంగళవారం ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, భువనగిరి జిల్లాల్లో ఈదురుగాలులలతో కూడిన వానలు పడే

మిగతా 3లో..

## భారతీయులకు అమెరికా మరో షాక్

### ఇకపై వీసా ఇంటర్వ్యూలు స్వదేశంలోనే

**టి మీడియా, సెప్టెంబర్ 8, ఢిల్లీ బ్యూరో:**

వీసా జారీ విషయంలో అనేక సవరణలు చేస్తున్న అమెరికా తాజాగా మరో కీలక మార్పును తీసుకొచ్చింది. నాన్- ఇమిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని స్పష్టం చేసింది. వారు సొంత దేశంలోనే ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం షెడ్యూల్ చేసుకోవాలని తెలిపింది. ఈ కొత్త నిబంధన తక్షణమే అమల్లోకి రానుందని అమెరికా విదేశాంగ శాఖ ఒక నోటిఫికేషన్?ను విడుదల చేసింది. దీని ప్రభావం భారత్‌తో పాటు వివిధ దేశాలపై పడనుంది. గతంలో షార్ట్ టర్మ్ వీసాదారులు గడువు తీరిన తర్వాత అమెరికాలోనే మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వీలుండేది.అమెరికా తీసుకొచ్చిన ఈ నియమం ప్రకారం, ఎవరైనా నాన్- ఇమిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకుంటే, వారు తమ సొంత దేశం లేదా చట్టబద్ధంగా నివసిస్తున్న దేశంలోని అమెరికా ఎంబసీ, కాన్సులేట్?లో మాత్రమే ఇంటర్వ్యూ కోసం షెడ్యూల్? చేసుకోవాలి. అయితే ఇంటర్వ్యూలు నిర్వహించని ప్రాంతాల్లో ఉన్నవారికి మాత్రమే దీని నుంచి మినహాయింపు ఉంటుందని విదేశాంగ శాఖ తెలిపింది. వీసా అపాయింట్?మెంట్ కోసం వేచి ఉండే సమయం ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటుందని పేర్కొంది. ఇక 14 ఏళ్లలోపు పిల్లలు, 79 ఏళ్లు పైబడిన దరఖాస్తుదారులు కూడా తప్పనిసరిగా ఇంటర్వ్యూకు హాజరుకావాల్సిందే. అయితే ఏ-1, ఏ-2, సీ-3(అధికారుల సహాయకులు), జీ-1 నుంచి జీ-4, నాటో-1 నుంచి నాటో-6, టీఈసీఆర్ఓ ఈ-1, దౌత్యపరమైన వీసాలు ఉన్న వారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఉంది. నాన్ ఇమిగ్రెంట్ వీసాలను వ్యాపార, పర్యాటక, విద్య, తాత్కాలిక ఉద్యోగాలు, అమెరికా పౌరులను పెళ్లి చేసుకోవడం వంటి వాటికి సాధారణంగా ఇస్తుంటారు.




### భారతీయులపై ప్రభావం

భారతీయులు చాలా కాలంగా ఈ పద్ధతినే అనుసరిస్తున్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో భారత్?లో వీసా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎక్కువ కాలం ఎదురు చూడాల్సి వచ్చేది. దీంతో చాలా మంది భారతీయులు థాయ్‌లాండ్, సింగపూర్, జర్మనీ, బ్రెజిల్ వంటి దేశాలకు వెళ్లి త్వరగా వీసాలు పొందుతూ వచ్చారు. ట్రంప్ సర్కార్? తీసుకొచ్చిన కొత్త నిబంధన వల్ల భారతీయులైన వ్యాపారులు, సందర్శకులకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. వ్యాపారం కోసం, టూరిస్ట్ వీసాలను స్వల్ప వ్యవధిలో పొందడం కష్టం అవుతుంది. ఇప్పుడు అందరూ భారత్ నుంచే దరఖాస్తు చేయాల్సి ఉండటం వల్ల వీసా ఇంటర్వ్యూల కోసం వేచి ఉండే సమయం మరింత పెరగనుంది. ఇప్పటికే భారత్‌లో హైదరాబాద్, ముంబయిల్లో బీ1, బీ2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది. దిల్లీలో నాలుగు నెలలు, కోల్‌కత్తాలో 5 నెలలు, చెన్నైలో 9 నెలల సమయం తీసుకొంటోంది.దరఖాస్తుదారులు ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ సమాచారం కోసం భారత్?లోని అమెరికా ఎంబసీ, కాన్సులేట్ల వెబ్‌సైట్‌ను తప్పనిసరిగా చెక్? చేసుకుంటూ ఉండాలి. ఇప్పటికే అమెరికా వీసాల జారీ విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చింది. దీంతో చాలా మంది భారతీయ విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. గత కొన్ని నెలలుగా అమెరికాకు వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని గణంకాలు వెల్లడిస్తున్నాయి.

## బిహార్ ఎన్నికల కోసం హెలికాప్టర్లు

### 2020 ఎన్నికల కంటే మూడు రెట్లు ఎక్స్ ట్రా

- ఎక్కువ నియోజకవర్గాలు చుట్టేసేందుకు లీడర్ల ప్లాన్

**టి మీడియా, సెప్టెంబర్ 8, ఢిల్లీ బ్యూరో :**

త్వరలో జరగనున్న బిహార్ ఎన్నికల కోసం అధికార, విపక్ష పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ర్యాలీలు, బహిరంగ సభలతో ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో తక్కువ సమయంలో ఎక్కువ చోట్ల ప్రచారం నిర్వహించేందుకు అధికార ఎన్డీఏ, విపక్ష మహాఘట్ బంధన్ కూటమి హెలికాప్టర్లను బుక్ చేసుకున్నాయి. గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే ఈ సారి అంతకన్నా మూడు రెట్లు ఎక్కువ హెలికాప్టర్లను బుక్ చేసుకున్నాయి. వీటితోనే ప్రధాన పార్టీల కీలక నేతలు ఎక్కువ నియోజకవర్గాలను చుట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ స్టోరీలో ఎన్డీఏ, మహాఘట్ బంధన్ ఎన్నికల ప్రచారం కోసం



ఎన్ని హెలికాప్టర్లను సిద్ధం చేసుకున్నాయి? అందుకోసం ఎంత డబ్బులను వెచ్చించాయి? తదితర విషయాలు తెలుసుకుందాం.

**హెలికాప్టర్లను బుక్ చేసుకున్న పార్టీలు**

తక్కువ సమయంలో ఎక్కువ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు నేతలకు అవకాశం ఉన్న ఏకైక సాధనం హెలికాప్టర్. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో హెలికాప్టర్లను పార్టీలు బుక్

మిగతా 3లో..

## ఇంగ్లాండ్ భారీ విజయం

- వన్డేల్లో బిగ్గెస్ట్ విక్టరీ ఇదే
- వన్డేల్లో అతిపెద్ద నమోదు

**టి మీడియా, సెప్టెంబర్ 8, ఢిల్లీ బ్యూరో:**

సౌతాంప్టన్‌లో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లాండ్ టీమ్? అద్భుత ప్రదర్శన చేసింది. దక్షిణాఫ్రికాపై 342 పరుగుల తేడాతో గెలిచి ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్?ల్లో అతిపెద్ద విజయం సాధించింది. ఈ విజయంతో 2023లో భారత్ శ్రీలంకపై నమోదు చేసిన 317 పరుగుల రికార్డును ఇంగ్లాండ్ చెరిపేసింది. అంతేకాదు ఈ మ్యాచ్? కారణంగా రికార్డుల మోత మోగిపోయాయి.

**ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ దూకుడు**

ఆరంభంలో జేమీ స్మిత్ (62), బెన్ డకెట్ (31) వేగంగా రన్స్ చేశారు. ఆ తర్వాత జోరూట్, జెకబ్ బెతెల్ జత కట్టి 182 పరుగుల భాగస్వామ్యం అందించారు. 21 ఏళ్ల బెతెల్ (110) తన తొలి శతకం నమోదు చేసి రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. రూట్ తన 19వ సెంచరీ (106)



సాధించాడు. చివర్లో జోస్ బట్లర్ (62 నాటౌట్, 32 బంతుల్లో) దుమ్మురేపడంతో ఇంగ్లండ్ 414 పరుగులు సాధించింది.

**దుమ్మురేపిన ఇంగ్లాండ్?**

మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు 414 పరుగులు చేసింది. జేమీ స్మిత్ వేగవంతమైన అర్ధశతకం సాధించగా, బెన్ డకెట్ కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత జో రూట్, జెకబ్ బెతెల్ కలిసి 182 పరుగులు తీశారు. రూట్ తన 19వ సెంచరీని నమోదు చేయగా, 21 ఏళ్ల బెతెల్ తన తొలి అంతర్జాతీయ శతకంతో రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు. చివర్లో జోస్ బట్లర్ 32 బంతుల్లో 62 పరుగులు చేసి జట్టు స్కోరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాడు.

**దక్షిణాఫ్రికా పతనం**

భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా పూర్తిగా కుప్పకూలింది. కెప్టెన్ బవుమా గాయంతో ఆడలేకపోవడం జట్టుకు పెద్ద మైనస్? అయ్యింది. ఆర్చర్, కార్స్ మెరుపు బంతులకు టాప్ ఆర్డర్ బోల్తా కొట్టగా, అదిల్ రషీద్ స్పిన్‌తో టెయిల్‌ఎండర్లను చిత్తు చేశాడు. మొత్తం మీద దక్షిణాఫ్రికా 72 పరుగులకే ఆలౌటై తమ రెండో కనిష్ఠ స్కోరు నమోదు చేసింది. సిరీస్‌ను 2%-%1తో దక్షిణాఫ్రికా గెలిచినా, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చారిత్రక విజయం సాధించింది.

**ఈ మ్యాచ్‌లో రికార్డుల మోత**

ఇంగ్లాండ్: వన్డేల్లో అతిపెద్ద విజయం (342 పరుగుల తేడాతో).భారత్ రికార్డు బద్దలు: 2023లో శ్రీలంకపై భారత్ నమోదు చేసిన 317 పరుగుల రికార్డు ఇపుడు రెండో స్థానంలో ఉంది.బెతెల్: ఇంగ్లాండ్ తరఫున రెండో అతి పిన్న వయస్కుడైన సెంచరీ బ్యాట్స్‌మన్.సౌతాఫ్రికా: రెండో కనిష్ఠ స్కోరు (72).ఫ్యాన్స్ రియాక్షన్స్‌ఈ భారీ విజయంపై అభిమానులు సోషల్ మీడియాలో తమదైన రీతిలో కామెంట్స్ పెడుతున్నారు. జోఫ్రా ఆర్చర్ ఇలాగే ఆడితే ఇంగ్లాండ్‌కు వన్డేల్లో మరిన్ని ట్రోఫీలు వస్తాయి.

# దర్వాజాలో దవాఖానా



- మహిళలే డాక్టర్లు
- ప్రకృతి ప్రసాదాలే మందులు!

**టి మీడియా, సెప్టెంబర్ 8, సంగారెడ్డి :**

సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అవి పని చేస్తున్నాయి. తద్వారా ఓవైపు వారికి ఉపాధి కల్పిస్తూ, మరోవైపు ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. అలాంటి వాటిలో ఒకటే సంగారెడ్డి జిల్లాలోని దక్కన్ డెవలప్?మెంట్ సొసైటీ. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఈ సంస్థ ఏయే సేవలందిస్తుంది? దీని ప్రత్యేకతలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా**

సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్‌లో దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) గత కొన్నేళ్లుగా గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తోంది. ప్రధానంగా వర్షాధార పంటలు పండించే ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థిక పొదుపుపై అవగాహనతో పాటు అక్షరాస్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకొస్తున్నారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు వాటితో తయారు చేసిన ఆహారంతో ఆరోగ్యంగా ఉండేందుకు మహిళలకు అవసరమైన తర్ఫీదును దక్కన్? డెవలప్?మెంట్ సొసైటీ ఇస్తోంది. ఇందులో భాగంగానే గ్రామాల్లో మహిళలను సంఘటితం చేస్తూ సంఘాలను ఏర్పాటు చేస్తుండటం విశేషం. మరోవైపు ఎంపిక చేసిన కొన్ని పల్లెల్లో 'దర్వాజాలో దవాఖానా' పేరుతో వైద్య చికిత్స కేంద్రాలను ప్రారంభించడం విశేషం.

అవగాహన కల్పిస్తూ పల్లెల్లో లభ్యమయ్యే పలు రకాల ఔషధ మొక్కలు, తీగలతో పలు రకాల రోగాలను నయం చేయవచ్చని దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు వివరించారు. శాస్త్రీయంగా పరిశోధనలను సైతం చేపట్టారు. ఈ క్రమంలో ఔషధ మొక్కలు, తీగలతో మందులను తయారు చేస్తున్నారు. అవసరమైన వారికి అందజేస్తున్నారు.

**పల్లెల్లో దొరికే మూలికలను వినియోగించి**

మందులను తయారు చేసేందుకు తులసీ, వేప, బంతి, దొగ్గలి, దూసరి, తంగేడు, మోదుకు, అత్తిపత్తి, తిప్పతీగ, కలబంద, అడ్డసరం లాంటి ఆకులు, తీగలు లాంటివాటిని వీరు వినియోగిస్తున్నారు. 100 గ్రాముల చొప్పున ముద్ద కర్పూరం, ఓమ పువ్వు, పుదీన ఒకే డబ్బాలో వేసి ఉంచితే ద్రావణం తయారవుతుంది. దీన్నే జీవన్‌ధారా అని పిలుస్తుంటారు. ఇది నొప్పుల సమస్యకు కూడా ఉపయోగపడుతుందని దక్కన్? డెవలప్?మెంట్ నిర్వాహకులు చెబుతున్నారు. తలనొప్పి, జలుబు, దగ్గు, జ్వరం, మాడనొప్పి లాంటి అనారోగ్య సమస్యల నివారణకు వినియోగిస్తున్నారు. టానికాయ, కరక్కాయ, ఉసిరికాయల్లో గింజలను తీసేసి, మిగిలిన దాన్ని ఎండబెట్టి పొడిని తయారు చేస్తున్నారు. దీనినే త్రిఫల చూర్ణం అని పిలుస్తారు.

**స్థానికంగా ప్రాథమిక చికిత్స**

సంఘాల్లో ఆరోగ్యం, వైద్య సేవలపై (మెడికల్ సర్వీసులపై) అవగాహన ఉన్న ఇద్దరిని ఆరోగ్య కార్యకర్తలుగా ఎంపిక చేస్తున్నారు. సంఘంతో పాటు గ్రామాల్లో రోగాల బారినపడిన వారికి ఔషధాలు తయారు చేసి చికిత్సను అందిస్తున్నారు. జహీరాబాద్ డివిజన్‌లోని 42 పల్లెల్లో డీడీఎస్ ఆధ్వర్యంలో దర్వాజాలో దవాఖానాలు కూడా పని చేస్తున్నాయి. గ్రామీణ మహిళలకు పలు అంశాల్లో శిక్షణను కూడా అందిస్తున్నారు. ఓ వైపు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరోవైపు సమాజాభివృద్ధిలో భాగమవుతున్న డెక్కన్ డెవలప్?మెంట్ సొసైటీ పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

## చలో ప్రజాభవన్‌ను జయప్రదం చేయండి

- బి.మధు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**టీ మీడియా,సెప్టెంబర్ 8,రామగుండం ప్రతినిధి :**

సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జే.ఏ.సి.ఆధ్వర్యంలో ఈ అర్జీ వన్ లో కాంట్రాక్టు కార్మికుల సెక్షన్ల వద్ద కరపత్రాలు పంపిణీ చేస్తూ,వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మరియు రాష్ట్ర జే.ఏ.సి.నాయకులు బి. మధు హాజరై మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని అన్నారు.ఇంతవరకు అమలుచేయలేదని అన్నారు.జనక ప్రసాద్ వంద రోజుల్లో వేతనాలు పెంచుతామన్నారు,ముగ్గురు మంత్రులతో కమిటీ వేశారు నెల రోజుల్లో పరిష్కరిస్తామన్నారు కానీ ఒక్క రోజు కూడా చర్చించలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలాగే వ్యవహరిస్తుందని అన్నారు.అందుకే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని,లాభాల వాటా 20 వేలు ఇవ్వాలని,పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జే.ఏ.సి.గా ఈ నెల 12 న చలో ప్రజా భవన్ కార్యక్రమం కు పిలుపు ఇచ్చామని అందులో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎక్కువసంఖ్యలో పాల్గొనిజయప్రదం చేయాలనికార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి సీఐటీయూ గోదావరి ఖనిపట్టణ కమిటీ కార్యదర్శి మేదరి సారయ్య, నాయకులు ఉపేందర్, వినోద, వసంత, శాంత, కాళీ, గోవింద్, రాజేశ్వరి,శివ,పాష, తిరుపతి,చిలకమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, యాంటీ రేబీస్ టీకాలు

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్



**టీ మీడియా, సెప్టెంబర్ 8, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ నందు 2659 వీధి కుక్కలను గుర్తించడం జరిగింది, బ్లూ క్రాస్ సొసైటీ వారి భాగస్వామ్యంతో ఇప్పటివరకు1874 వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, యాంటీ రేబీస్ టీకాల వేయించడం జరుగుతుంది బ్లూ క్రాస్ సొసైటీ వారు ప్రతివారం అన్ని వార్డులలో తిరిగి వీధి కుక్కలను పట్టుకొని స్టెరిలైజేషన్ మరియు టీకాలు వేయించడం జరుగుతుంది, అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి వీధి కుక్కలకు మరియు పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది ఈ క్యాంపు నందు అన్ని కుక్కలకు ఉచితంగా టీకాలు వేస్తారు, రేపు అనగా 09.09.2025 దుండిగల్ వార్డ్ ఆఫీసు నందు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ క్యాంపు నిర్వహిస్తున్నారు కావున మీరు పెంచుకునే కుక్కలున్న లేక వీధి కుక్కలకు ఉచితంగా వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుంది, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోగలరని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు, చిన్నపిల్లలను వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, పిల్లల ఉన్న తల్లి కుక్కల వద్దకు వెళ్లకూడదని, సూచించినారు, అదేవిధంగా జంతు ప్రేమికులు కుక్కలకు ఆహారం, నీరు ఇచ్చే విషయంలో జన సంచారాలు లేని ఏరియాలో పెట్టాలని తెలిపారు, వీధి కుక్కలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 8885343470, 7995824443, నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సూచించినారు, ఈ కార్యక్రమంలో బ్లూ కాస్ సొసైటీ వారు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెస్క్యూ జియంకు వినతి పత్రం అందించిన ప్రతినిధులు

**టీ మీడియా,సెప్టెంబర్ 8,రామగుండం ప్రతినిధి :**



సింగరేణి సంస్థలో పనిచేస్తూ అత్యవసరం సమయంలో సంస్థ యొక్క ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండ కాపాడే సైనికులు రెస్క్యూ ఉద్యోగులు అని అలాంటి వారిని సింగరేణి యాక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్ గా తన సర్వీస్ కాలానికి గాను ఉద్యోగ విరమణ పొందే ముందు జోనల్ రెస్క్యూ కాంపిటేషన్ జరిగే సమయంలో వీరిని ప్రత్యేకంగా గుర్తించి సన్మానించి షీల్డ్ ను అందజేయాలని తెలియపరుస్తూ,సోమవారం రెస్క్యూ స్టేషన్ లో రెస్క్యూ జిఎం.శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపడతామని అది కూడా రేపు జరగబోయే జోనల్ రెస్క్యూ కాంపిటీషన్ ప్రోగ్రాం లో జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేందర్రెడ్డిరెస్క్యూ సూపర్నెంటెడ్, తిరుపతినరసింహమూర్తి, ఈన్స్పెక్టర్స్, సింగరేణి ఆక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ చల్లా రవీందర్ రెడ్డి,కట్ల కైలాష్,గూడెల్లి అశోక్, రాకం రాజన్న,మల్లారెడ్డి, నవాబ్,కళాధర్, సంజీవ్,రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రోగిని భుజాలపై మోసిన హెల్త్ సూపర్ వైజర్

- అధికారి చొరవపై ప్రశంసలు
- ఇక్కట్లు పడుతున్న మారుమూల ప్రజలు



**టి మీడియా, సెప్టెంబర్ 8, మల్కన్‌గిరి :**

వర్షాల కారణంగా చాలా చోట్ల రోడ్లు దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. కొన్ని చోట్ల అంబులెన్స్? వెళ్లేందుకు కూడా వీలులేకుండా పోయింది. దీంతో మారుమూల ప్రాంతాల్లో వ్యాధుల బారినపడ్డ రోగులను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి కుటుంబసభ్యులు నానాతంటాలు పడుతున్నారు. తాజాగా కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో ఇలాంటి విషయాలే వెలుగు చూశాయి. కేరళలో ఓ వృద్ధుడిని కర్రలతో చేసిన స్ట్రెచర్?పై మోసుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మరోపక్క ఒడిశాలో అధిక వర్షాలతో కొండచరియలు విరిగి పడి రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను తమ భుజాలపై మోసుకుంటూ అంబులెన్స్ వద్దకు చేర్చారు వారి కుటుంబ సభ్యులు. ఈ విషయంలో గ్రామ హెల్త్ సూపర్?వైజర్? తీసుకున్న చొరవ అందరిని ఆకట్టుకుంటోంది. ?మల్కన్?గిరి జిల్లా మైథిలి బ్లాక్? పరిధిలోని మారుమూల ప్రాంతమైన తులసి గ్రామంలో మంగళ్?దీ దురువా అనే మహిళా కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతంలోని రోడ్లు దెబ్బతిని, వాహన రాకపోకలు స్థంభించాయి. దీంతో ఆ మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లడం కష్టతరమైంది. ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో తన కుటుంబ సభ్యులు అంబులెన్స్?కు సమాచారం ఇచ్చారు. కానీ రోడ్డు బాగలేకపోవడంతో ఆ ప్రాంతానికి వాహనం చేరుకోలేకపోయింది. దీంతో మహిళ కుటుంబ సభ్యులు ఆమెను ఓ కర్రకు వస్త్రం కట్టి అందులో ఆమెను మోసుకుంటూ తీసుకెళ్లారు. ఇది గమనించిన హెల్త్? సూపర్?వైజర్ హరికృష్ణ పాటికా? ఆ మహిళను బురదమయమైన రోడ్డుపై 5 కిలోమీటర్ల మేర మోసుకుంటూ అంబులెన్స్? వద్దకు చేర్చారు. అనంతరం అక్కడి నుంచి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. కాగా హెల్త్? సూపర్?వైజర్? తీసుకున్న చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వృద్ధుడిని కర్రలతో చేసిన స్ట్రెచర్?పై ఆసుపత్రికి తీసుకెళ్లిన గ్రామస్థులు!ఇదిలా ఉండగా కేరళలోని ఇడమలక్కుడి పంచాయతీలో రవాణా, ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా 60 ఏళ్ల ఓ గిరిజన వృద్ధుడిని వైద్య సహాయం కోసం ఆ ప్రాంత ప్రజలు 4 కిలోమీటర్ల మేర వారి భుజాలపై మోసుకెళ్లారు. దట్టమైన అడవిగుండా కర్రలతో ఏర్పాటు చేసిన స్ట్రెచర్?పై ఆసుపత్రికి తీసుకెళ్లారు.కుడల్లార్?కుడి నివాసి అయిన ఆ వ్యక్తి వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారని, సకాలంలో వైద్యం అందక ఆ వృద్ధుడి మనుమడు నెలరోజుల క్రితం చనిపోయాడని గ్రామస్థులు తెలిపారు. మనుమడి మరణంతో అతడి ఆరోగ్యం మరింత క్షీణించిందని తెలిపారు. అయితే ఆ ప్రాంతానికి సరైన రోడ్డు సదుపాయాలు, రవాణా, విద్యుత్? సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు తెలిపారు. చాలా కాలంగా గ్రామంలో విద్యుత్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రోడ్లు, ఆసుపత్రులు వంటి ఎలాంటి అభివృద్ధి తమ గ్రామానికి చేరలేదని ఓ గ్రామస్థుడు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని వెడుకుంటున్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన మహిళా ఆర్చరీ ఛాంపియన్

**టీ మీడియా, ఆగస్టు 8, ఓదెల:**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళా గా రికార్డు సృష్టించిన పెద్దపల్లి వాసి అయిన చికిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా తనను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...ఒలంపిక్స్ లో పతకం సాధించేలా చికిత కి ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచల రాజేందర్ రావుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,సెప్టెంబర్ 8,పెద్దపల్లి :**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం,సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన వి.గోవర్ధన్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఏ.పోషయ్య వృద్ధాప్యం లో ఉన్న తనకు ఇద్దరు కుమారులు సరిగ్గా చూసుకోవడం లేదని,తన కుమారులకు చెప్పి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన, తీగల కొమురయ్య సర్వే నెంబర్ 34/ఏ లో గల 39 గుంటల భూమి కొత్త పాస్ పుస్తకంలో 36 గుంటలు మాత్రమే నమోదు అయిందని మిగిలిన భూమి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ జాతీయులతో సహా.. 14 మంది నకిలీ బాబాలు అరెస్ట్

**టి మీడియా, సెప్టెంబర్ 8,డెహ్రాడూన్:**



ప్రజలను మోసం చేయడం, మత మార్పిడికి పాల్పడం వంటి అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులు, నకిలీ బాబాలను గుర్తించేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం 'ఆపరేషన్ కాలనేమి' చేపట్టింది. దీని కింద ఇప్పటి వరకు 14 మంది నకిలీ బాబాలను అరెస్ట్ చేసింది. వీరిలో కొందరు బంగ్లాదేశ్ జాతీయులు ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఆపరేషన్ కింద రాష్ట్రంలో 5,500 మందికి పైగా వ్యక్తులను పోలీసులు ప్రశ్నించారని, వీరిలో 1,182 మందిపై చర్యలు తీసుకున్నారని చెప్పారు.కాగా, ఈ ఏడాది జూలైలో 'ఆపరేషన్ కాలనేమి'ని ఉత్తరాఖండ్ పోలీసులు ప్రారంభించారు. ఈ ఆపరేషన్ అద్భుతమైన విజయాన్ని సాధించిందని ఐజీపీ భరానే తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలను ప్రశ్నించినట్లు చెప్పారు. ఆగస్ట్‌లో 4,000 మందిని పోలీసులు ప్రశ్నించిన తర్వాత 300 మందిని అరెస్టు చేసినట్లు వివరించారు. మరోవైపు హరిద్వార్‌లో 2,704 మందిని తనిఖీ చేసిన తర్వాత ముగ్గురిని, డెహ్రాడూన్‌లో 922 మందిని తనిఖీ చేసిన తర్వాత ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఐజీపీ భరానే తెలిపారు. టెహ్రీ, పౌరి, అల్మోరా, నైనిటాల్‌తోపాటు ఇతర జిల్లాల్లో కూడా 'ఆపరేషన్ కాలనేమి' కింద పోలీసులు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అలాగే జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన ఇఫ్రాజ్ అహ్మద్ లోలు తన మతాన్ని దాచాడని వివరించారు. ఢిల్లీకి చెందిన రాజ్ అహుజా అనే ధనవంతుడిగా నటిస్తూ మహిళలతో సంబంధాలు పెట్టుకున్నాడని, అతడ్ని కూడా సెలాకీలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

**టి మీడియా,సెప్టెంబర్ 8, రామగుండం క్రైమ్:**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్.,మంథని పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలు, గ్రామాల పరిస్థితులపై అధికారుల నుంచి సమాచారం సేకరించారు.కమిషనర్ రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సీఐ రాజు, ఎస్ఐ రమేష్ వివరాలు తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని, గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కమిషనర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## కేసులపై స్పందించిన బిజెపి అధ్యక్షుడు

**టీ మీడియా, సెప్టెంబర్ 8, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో కథ నాల్గవ తారీఖున గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగినటువంటి హిందూ వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ, హిందువులు నిర్వహించిన నిరసన లో భాగంగా అక్రమ కేసులు పెట్టిన పోలీసులు, ఇతర విషయాలను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు దృష్టికి పార్టీ ముఖ్య నాయకుల దృష్టికి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ తీసుకెళ్లడం జరిగింది. పార్టీ నాయకులు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి కార్యకర్తలకు ఏం జరిగినా నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగింది. బిజెపి అధ్యక్షుడు స్పందించిన తీరుపై బిజెపి నాయకులు కార్యకర్తలు వర్షం వెలిబుచ్చారు.



## నవరాత్రులు ఘనంగా నిర్వహించాలి

**టీ మీడియా ,సెప్టెంబర్ 9 ,ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఉదయం అందరూ కలిసికట్టుగా విశ్వ కర్మ జయంతి, దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని విశ్వ కర్మ బ్రాహ్మణ సంఘం సభ్యులు తీర్మానించారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీకే రవి శ్రీనివాసులు, అశోక్, కృష్ణ చైతన్య, సంతోష్ మణిందర్, రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ రెండేసి బతుకమ్మ చీరలు

- అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక

**టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్ బ్యూరో :**

బతుకమ్మ పండుగ సమీపిస్తున్న వేళ మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరిట చేనేత చీరల పంపిణీకి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నెల 21వ తేదీ నుంచి రాష్ట్రంలో బతుకమ్మ పండుగ సంబురాలు మొదలవనున్నాయి. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఒక్కో మహిళకు ఒక చీర కానుకగా ఇచ్చేవారు. కాంగ్రెస్? ప్రభుత్వం అందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రెండేసి చొప్పున ఇవ్వాలని నిర్ణయించింది. మెప్మా ద్వారా నగరపాలక, పురపాలక సంఘాల పరిధిలోని సభ్యుల వివరాలు, డీఆర్డీవో ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాంతాల్లోని సభ్యుల వివరాలు సేకరించాలని పీడీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 15వ తేదీ నాటికి ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాకు చేరనున్నాయి.



**దసరా అందరికి చీరలు నాటికి చేరవేస్తారా**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1,13,670 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులున్నారు. వీళ్లందరికీ రెండేసి చీరలు ఇవ్వాలి. చేనేత సహకార సంఘాలకు 2,27,340 చీరల ఆర్డర్? ఇవ్వాల్సి ఉంటుంది. ఇండెంట్ పెట్టాల్సి ఉంటుంది. జోగులాంబ గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,39,110 మంది ఉన్నారు. వీరి కోసం 6,78,220 చీరలు అవసరం. ఉమ్మడి జిల్లాలో 9,05,560 చీరలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయనున్నారు. ఒకేసారి ఇంత స్థాయిలో పంపిణీ చేస్తుందా? కొంత మందికే ఇచ్చి మిగతావారికి దసరా నాటికి చేరవేస్తారా? అనేది చూడాలి.

**ఈసారి కేవలం వారికి మాత్రమే చీరలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి బతుకమ్మ చీరలను పంపిణీ చేయనుంది. అయితే గత ప్రభుత్వంలో ఆధార్? కార్డులున్న ప్రతి మహిళకు చీరలను బతుకమ్మ కానుకగా ఇచ్చేవారు. కాంగ్రెస్? ప్రభుత్వం ఇందుకు భిన్నంగా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు మాత్రమే చీరలను ఇవ్వాలని నిర్ణయించింది.

**బతుకమ్మ చీరలపై విమర్శలు**

గత ప్రభుత్వం ఈ పథకాన్ని మొదలుపెట్టగా, ప్రజల నుంచి పలు విమర్శలు వచ్చాయి. నాసిరకం చీరలను కానుకగా ఇస్తున్నారని మహిళలు ఆరోపించారు. పండుగకు ఇలాంటి చీరలు ఎవరైనా ధరిస్తారా అంటూ మండిపడ్డారు. కొన్ని సందర్భాల్లో ఆ చీరలను బట్టలు తీసుకుని వస్తువులు ఇచ్చేవారికి ఇచ్చేవారు. అప్పట్లో ఈ విషయం సోషల్? మీడియాలో వైరల్? అయ్యింది. కొందరైతే వాటిని కాల్చేసిన ఉదంతాలూ ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వాటిని పూర్తి స్థాయిలో పంపిణీ చేయక పంచాయతీ కార్యాలయాల్లోనే ఉండిపోయాయి.

# తలసరిలో తెలంగాణ నెంబర్ వన్

- డిప్యూటీ సీఎంమల్లు భట్టి విక్రమార్క

**టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్:**



తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధితో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని నొక్కిచెప్పారు. కర్ణాటక, హర్యానాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిందని పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంజరిగింది. ఈసమావేశంలో మల్లుభట్టివిక్రమార్క పాల్గొని మాట్లాడారు. వార్షికరుణ ప్రణాళికలో మొదటిక్వార్టర్‌లోనే 33.64శాతంసాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తోందని చెప్పుకొచ్చారు మల్లు భట్టి విక్రమార్క.రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట రూ.30 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని.. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని ఉద్ఘాటించారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని సూచించారు. ఆస్తుల తాకట్టు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలని మార్గ నిర్దేశం చేశారు. బ్యాంకుల అధికారులు రైతులను ఒత్తిడి చేయొద్దని కోరారు. రైతుల విషయంలో బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలోచించాలని మల్లు భట్టి విక్రమార్క సూచించాం



# ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**టీ మీడియా సెప్టెంబరు 8, పెబ్బేరు :**

సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడిమేగారెడ్డి వివిధ అభివృద్ధి పనుల్లో సుడిగాలి పర్యటన పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండా నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు అనంతరం సేవాలాల్ ఆలయానికి తన సొంతంగా 2 లక్షలు విరాళంగా తండావాసులకు అందచేసిన ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి అనంతరం పెబ్బేరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 45 లక్షల ఖర్చుతో తరగతి గదుల బలోపేతంతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిన ఐదుగురుదంపతులను శాలువాకప్పి సన్మానించారు మండల పరిషత్ ఆవరణలో ప్లాస్టిక్ వేస్టేజ్ వేరియేషన్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు అనంతరం పాత సుగూరు గ్రామంలో హైమాస్తులు లైట్లు ప్రారంభించి ఉన్నత పాఠశాలను సందర్శించారు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు కార్యక్రమంలో వనపర్తి హౌసింగ్ డిఇ ఫోటో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవాడదన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట రాములు నాయకులు రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్ దయాకర్ రెడ్డి శ్రీరంగాపూర్ మండలం నాయకులు శ్రీ హరి రాజు బీరం రాజశేఖర్ రెడ్డి యాపర్ల రాంరెడ్డి వెంకటరమణ వెంకటేశ్వర సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ కౌన్సిలర్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని తిరిగి సర్కారుకే అప్పగించి-డబ్బులు కాజేసి

- భూదాన్ భూముల్లో అక్రమాలు నిజమే
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో

పూర్తయిన విచారణ

**టి మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలం తాటిపర్తిలో భూదాన్ భూముల వ్యవహారంలో అక్రమాలు నిజమేనని విచారణ అధికారులు తేల్చారు. ప్రభుత్వానికి చెందిన భూదాన్ భూములపై హక్కులు వదులుకోవడమే కాక అధికారులు అప్పనంగా ప్రజా ధనాన్ని ఇతరులకు పంచిపెట్టారని ప్రభుత్వానికి నివేదించారు. 2018లో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ కోసం భూ సేకరణ ప్రక్రియ చేపట్టగా భూదాన్ భూములకు సంబంధించిన పరిహారాన్ని భూదాన్ యజ్ఞ బోర్డు పేరుపైన డిపాజిట్ చేయాల్సి ఉండగా చేయలేదని రిపోర్ట్?లో పేర్కొన్నారు. దీంతో కొంతమంది ప్రభుత్వ భూమిని తిరిగి సర్కారుకే అప్పగించి డబ్బులు కాజేసినట్లుగా తేలింది.

**సమగ్ర విచారణకు ఆదేశించిన సీఎం**

ఈ వ్యవహారానికి సంబంధించి పైస్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అధికారులు కళ్లు మూసుకున్నట్లుగా స్పష్టమవుతోంది. గత నెల 25వ తేదీన 'ఈనాడు-ఈటీవీ భారత్?' 'భూములు బుక్కి పరిహారం మెక్కి' శీర్షికన ఈ భూముల్లో చోటుచేసుకున్న అక్రమాలపై కథనం ప్రచురితమైంది. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను తన దృష్టికి తీసుకురావాలంటూ 26న సీఎం రేవంత్‌రెడ్డి రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి లోకేశ్ కుమార్‌ను ఆదేశించిన విషయం విదితమే. ఈ మేరకు ఇబ్రహీంపట్నం ఆర్డీవోతో రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి విచారణ చేయించి రిపోర్ట్?ను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిసింది.

**నివేదికలో కీలకాంశాలు**



రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలం తాటిపర్తిలో సర్వే నంబరు 104లో 516.24 ఎకరాల విస్తీర్ణంలో భూమి ఉంది. దీనిలో 250 ఎకరాలను 1955, ఏప్రిల్ 19వ తేదీన దాతలు భూదాన్ యజ్ఞబోర్డుకు దానంగా ఇచ్చారు. 1955, మే 28న అప్పటి తహసీల్దారుకు(మండల రెవెన్యూ అధికారికి) దానపత్రం అందజేశారు. 1975-76 సంవత్సరం వరకు రెవెన్యూ దస్త్రాల్లో ఈ భూమికి హక్కుదారుగా భూదాన్ యజ్ఞబోర్డు పేరును ఎంటర్ చేయలేదు. 1996లో ఇబ్రహీంపట్నం సెషన్స్ న్యాయస్థానంలో దాఖలైన పిటిషన్? మేరకు ప్రాథమిక డిక్రీ ప్రకారం 104 సర్వే నంబరును 104/1, 104/2గా విభజించి భూముల్లో ఉన్న వారి పేర్లపై మార్పిడి చేశారు. దాంతో కొంతమంది 2006-2016 మధ్య కాలంలో క్రయవిక్రయాలను సాగించారు.

2017లో ప్రభుత్వం నిర్వహించినటువంటి భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం (ఎల్ఆర్‌యూపీ) సందర్భంగా భూదాన్ భూముల అంశాన్ని గుర్తించారు. అంతేకాకుండా హక్కులు కల్పించకుండా పాసుపుస్తకాలు(పట్టాదారు పాస్?బుక్?లు) జారీకాకుండా నిలిపివేశారు. 2018లో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ కోసం 250 ఎకరాల భూదాన్ భూమితోపాటు మిగిలిన భూమి కలిపి నోటిఫికేషన్?ను జారీ చేశారు. 516 ఎకరాల్లో ఆలయం, రోడ్డు, చెరువు నిర్మాణంతో పోయిన విస్తీర్ణం తీసివేసి 415.34 ఎకరాలకు గాను 86 మందికి ఎకరాకు రూ.16 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించి పంపిణీ చేసి టీజీఐఐసీకి అప్పగించారు. పరిహారం పంపిణీ సందర్భంగా భూదాన్ యజ్ఞ బోర్డును కూడా భాగస్వామిగా నోటిఫికేషన్‌లో ప్రకటించినప్పటికీ బోర్డుకు కాకుండా ఆ భూములను కొనుగోలు చేసిన వారికి పరిహారాన్ని అందజేశారు. 250 ఎకరాల భూదాన్ భూములకు సంబంధించి నష్టపరిహారాన్ని ఆ భూములు కొనుగోలు చేసిన వారికి కాకుండా యజ్ఞబోర్డుకు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ భూములపై కంప్లైంట్?లు, అభ్యంతరాలు రావడంతో భూములు నష్టపోయిన వారికి అందజేసే ప్లాట్ల పంపిణీని నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**ఇక చర్యలే తరువాయి :** తాటిపర్తి భూదాన్ భూముల వ్యవహారంలో చోటుచేసుకున్న అక్రమం వాస్తవమేనని తేలిన నేపథ్యంలో సర్కారు ఎలాంటి చర్యలు చేపడుతుందనేది ఆసక్తిగా మారింది. 2013 సంవత్సరంలో భూదాన్ యజ్ఞ బోర్డు యాచారం తహసీల్దారుకు ఈ భూములకు సంబంధించి ఉత్తరం కూడా రాసింది. అనంతర కాలంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో(రెవెన్యూ డివిజినల్? ఆఫీసర్), యాచారం తహసీల్దారుకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా జరిగినట్లుగా సమాచారం. అయినప్పటికీ బోర్డుకు చెందాల్సిన హక్కుల విషయంలో ఏక పక్షంగా ఆ భూముల్లో కొందరికి హక్కులు ఉన్నాయని రెవెన్యూ అధికారులు పరిహారం చెల్లించడం, తిరిగి పునరావాసం కింద ఖరీదైన ప్లాట్లను కట్టబెట్టేందుకు కూడా లబ్ధిదారుల జాబితాలు రూపొందించడం లాంటి అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. విచారణ పూర్తయిన ఈ నేపథ్యంలో తదుపరి చర్యలను చేపట్టాల్సి ఉంది.

# గుర్తింపు కార్డుగా ఆధార్

**- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం**

**టి మీడియా, సెప్టెంబర్ 8, ఢిల్లీ బ్యూరో:**



బిహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసులో సుప్రీంకోర్టు ఆధార్ చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు అని స్పష్టం చేసింది. అయితే, అది పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమని తేల్చి చెప్పింది. బీహార్ ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ రివిజన్ కేసుపై విచారణ సందర్భంగా సోమవారం.. ఓటర్లు తమ పేరును ఓటరు జాబితాలో చేర్చేందుకు ఆధార్ కార్డును 12వ పత్రంగా పరిగణించాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే 11 పత్రాల జాబితాను విడుదల చేసింది. గతంలో జారీ చేసిన పత్రాల జాబితాలో ఆధార్ కార్డును మాత్రం చేర్చలేదు. తాజాగా సుప్రీంకోర్టు ఆధార్ కార్డును 12వ పత్రంగా అంగీకరించాలని ఆదేశించింది. ఆధార్ కార్డును ఆమోదించేందుకు వీలుగా అధికారులకు సూచనలు జారీ చేయాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది. అయితే, ఆధార్ కార్డును పౌరసత్వ రుజువుగా పరిగణించలేమని సుప్రీంకోర్టు క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘానికి సుప్రీం భారీ ఉపశమనం ఇచ్చింది. ఆధార్ కార్డు చెల్లుబాటును తనిఖీ చేసేందుకు ఎన్నికల సంఘానికి పూర్తి అధికారం ఉంటుందని తెలిపింది. ఆధార్ కార్డు చూపించి ఓటర్ల జాబితాలో చేర్చాలని ఆర్జేడీ పార్టీతో పాటు పలువురు డిమాండ్ చేశారు. ఆయా పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. బూత్ లెవల్ అధికారులు ఆధార్ కార్డులను అంగీకరించడం లేదని ఆర్జేడీ తరఫున విచారణకు హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ అధికారులకు సూచనలు జారీ చేయలేదని సిబల్ తెలిపారు. ఎన్నికల కమిషన్ తరఫున సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది హాజరయ్యారు. ఆధార్ కార్డును పౌరసత్వ రుజువుగా అంగీకరించలేమంటూ వాదనలు వినిపించారు. పాస్‌పోర్ట్, జనన ధ్రువీకరణ పత్రం తప్ప.. ఎన్నికల కమిషన్ జాబితా చేసిన 11 పత్రాలను కూడా పౌరసత్వ రుజువుగా పరిగణించబోమని జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు.



# అవాజ్ నూతన కమిటీ ఎన్నిక

- టౌన్ అధ్యక్షులుగా ఎండి.బద్రుద్దీన్

**టీ మీడియా ,సెప్టెంబరు 8 ,పెబ్బేరు:**

సోమవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రలోని ఆవాజ్ పట్టణ నూతన కమిటీని సోమవారం పెబ్బేరు ఈద్గా మైదానంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి ఖాజా ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పెబ్బేరు టౌన్ అధ్యక్షునికిగా మొహమ్మద్ బద్రుద్దీన్ ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ అఫ్జల్ మొహమ్మద్ సద్దాం ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్. అతిక్ పాషా సహాయ కార్యదర్శులుగా మొహమ్మద్ సల్మాన్

మొహమ్మద్ నబి కోశాధికారిగామొహమ్మద్ అలీప్రచారం కార్యదర్శి మొహమ్మద్.ముజాయుద్దీన్ లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ అవాజ్ నూతన కమిటీసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర ఆవాజ్ మాజీ అధ్యక్షులు జనాబ్ సయ్యద్ జియావుద్దీన్ మృతి పట్ల ఆవాజ్ కమిటీ సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించడం జరిగింది నూతనంగా ఎన్నుకున్న టౌన్ అధ్యక్షులు బద్రుద్దీన్ మాట్లాడుతూ ఆవాజ్ కమిటీ ఉన్న ప్రతి అంశాలు ప్రజలకు తెలియజేస్తూ వారికి మరి సమస్యలను పరిష్కరించే విధముగాఈ ఆవాజ్ కమిటీ ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి ఖాజా,ఆవాజ్ మండల కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్ నశిరుద్దీన్ మజీద్ నిజం అర్బబ్ మోహిన్ ముస్తాక్ బాషా మొహమ్మద్,అసద్,నవాల్, అఫ్రోజ్, షకీల్, ఇక్బాల్,జకీర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిహార్ ఎన్నికల కోసం హెలికాప్టర్లు

(మొదటిపేజీ తరువాయి...)

చేసుకుంటాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే అన్ని పార్టీలు సిద్ధమయ్యాయి. విమానాశ్రయంలో హెలికాప్టర్ల నిర్వహణ కోసం కూడా సన్నాహాలు చేస్తున్నాయి.

**మూడు రెట్లు ఎక్కువ హెలికాప్టర్లు**

2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రాజకీయ పార్టీలు హెలికాప్టర్లను ఉపయోగించాయి. కానీ అప్పుడు తక్కువ సంఖ్యలో వాడాయి. ఎన్డీఏ, మహాఘట్ బంధన్ కూటమి కలిపి ఆరు హెలికాప్టర్లను మాత్రమే 2020 ఎన్నికల్లో ఉపయోగించాయి. కరోనా సంక్షోభం కారణంగా, ఆ సమయంలో హెలికాప్టర్ల అద్దె కూడా తక్కువే. అదే సమయంలో 2025 అసెంబ్లీ ఎన్నికల్లో హెలికాప్టర్ల బుకింగ్స్ అమాంతం పెరిగిపోయాయి. గత ఎన్నికలతో పోలిస్తే మూడు రెట్లు అధికంగా హెలికాప్టర్లు బుక్ అయ్యాయి.

**20 హెలికాప్టర్లలో నేతల ప్రయాణం**

త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సమయంలో బిహార్?లో ప్రతిరోజూ 20 హెలికాప్టర్లు ఎగురనున్నాయి. బీజేపీ, జేడీయూ కూటమి డజనుకు పైగా హెలికాప్టర్‌లను బుక్ చేసుకుంది. బీజేపీ నాయకులు రోజుకు 12- 13 హెలికాప్టర్లను ఉపయోగించనున్నారు. జేడీయూ ప్రతిరోజూ రెండు హెలికాప్టర్లు వాడనుంది. కూటమిలోని భాగస్వామ్య పార్టీల నాయకులు కూడా హెలికాప్టర్‌లో ప్రయాణించనున్నారు. మరోవైపు, విపక్ష మహాకూటమిలోని పార్టీలు ఐదు హెలికాప్టర్లతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేయనున్నాయి. కాంగ్రెస్, ఆర్జేడీ చెరో రెండు హెలికాప్టర్లు వాడుకోనున్నాయి.

**భారీగా హెలికాప్టర్ల అద్దెలు**

ఎన్నికల సమయంలో డిమాండ్ కారణంగా హెలికాప్టర్లకు భారీ మొత్తంలో అద్దె చెల్లించాల్సి ఉంటుంది. సింగిల్ ఇంజిన్ హెలికాప్టర్




ఛార్జీ 1.25 రెట్లు, డబుల్ ఇంజిన్ హెలికాప్టర్ ఛార్జీ రెండు రెట్లు పెరిగింది. సింగిల్ ఇంజిన్ హెలికాప్టర్ ఛార్జీ గంటకు రూ. లక్ష- రూ. 2 లక్షలు ఉండగా, డబుల్ ఇంజిన్ హెలికాప్టర్ ఛార్జీ గంటకు రూ. 3లక్షలు-రూ.4 లక్షల వరకు ఉంది. హెలికాప్టర్ బుక్ చేసుకునే పార్టీలు, నాయకులు 3 గంటలకు ఫ్లయింగ్ ఛార్జీ చెల్లించాలి. అదనంగా 18శాతం జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రకారం, రాజకీయ పార్టీలు హెలికాప్టర్ కోసం ప్రతిరోజూ దాదాపు రూ. 11 లక్షలు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.

**హెలికాప్టర్ కోసం డిమాండ్ ఎందుకు?**

బిహార్ రాజకీయాల్లో హెలికాప్టర్ లేదా ఫ్లయింగ్ బెడ్ ఎందుకు ముఖ్యమో తెలుసుకోవడం కూడా ముఖ్యం. బిహార్?లో హెలికాప్టర్‌ను క్రౌడ్ గ్యాదర్‌గా కూడా పరిగణిస్తారు. వేదిక వద్ద జనం తక్కువగా ఉన్నప్పుడు, హెలికాప్టర్‌ను గాల్లో మూడు-నాలుగు సార్లు చక్కర్లు కొట్టమని నేతలు చెబుతారు. దీంతో హెలికాప్టర్?ను చూడటానికి పిల్లలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడుతారు. ఈ సాకుతో పెద్ద సంఖ్యలో ప్రజలు ఎన్నికల ర్యాలీని హాజరవుతారని నమ్మకం. దీంతో పాటు హెలికాప్టర్ సమయాన్ని ఆదా చేస్తుంది. హెలికాప్టర్?లో ప్రయాణించి నాయకులు మరిన్ని ఎక్కువ ఎన్నికల ర్యాలీలను నిర్వహించవచ్చు.

**ఈ సారి మహాఘట్ బంధన్ దే విజయం'**

తాము తక్కువ వనరులతో ఎన్నికల్లో యుద్ధం చేస్తున్నామని, తమ నాయకుడు హెలికాప్టర్ గురించి ఆందోళన చెందడం లేదని ఆర్జేడీ నేత రాజేశ్ యాదవ్ తెలిపారు. లాలూ ప్రసాద్ యాదవ్ విరిగిన జీపులో ప్రచారం చేసి గెలిచారని గుర్తు చేసుకున్నారు. ఈసారి జరగబోయే ఎన్నికలో మహాఘట్ బంధన్ యువత మద్దతును పొందబోతోందని జోస్యం చెప్పారు. తమ నాయకులు కూడా ఎన్నికల ప్రచారంలో హెలికాప్టర్?ను వాడుకుంటారని చెప్పారు. "మాకు హెలికాప్టర్ కోసం కోరిక లేదు. మా నాయకులు తక్కువ వనరులతో పోరాడుతూ గెలుస్తూనే ఉన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాన్ని కవర్ చేయడానికి, మేము హెలికాప్టర్?లో ప్రయాణించి ప్రచారం చేయాలి. ఈసారి బిహార్?లో మహాఘట్ బంధన్ సర్కార్ ఏర్పడబోతోంది." అని ఆర్జేడీ నేత రాజేశ్ యాదవ్ స్పష్టం చేశారు.

**బీజేపీ ఏమందంటే?**

వీలైనన్ని ఎక్కువ నియోజకవర్గాలు, ప్రాంతాలకు చేరుకోవాల్సిన అవసరం ఉన్నందున ప్రచారం కోసం హెలికాప్టర్ వాడుకుంటారని బీజేపీ ప్రతినిధి వినోద్ శర్మ తెలిపారు. అందుకే ఎన్నికల ప్రచారానికి హెలికాప్టర్లు అవసరమని పేర్కొన్నారు. మహాఘట్ బంధన్ నాయకులు కూడా హెలికాప్టర్ ద్వారా ప్రచారం చేస్తారని వెల్లడించారు. "హెలికాప్టర్ ద్వారా ప్రచారం చేయడం వల్ల నాయకుల సమయం ఆదా అవుతుంది. మా కూటమిలోని భాగస్వామ్య పార్టీల సంఖ్య ఎక్కువ. దీని కారణంగా, హెలికాప్టర్లను ఎక్కువ సంఖ్యలో ఉపయోగిస్తారు." అని వినోద్ శర్మ వ్యాఖ్యానించారు.

పట్నా విమానాశ్రయ అధికారి ఏమి చెప్పారు?

రాజకీయ పార్టీలు హెలికాప్టర్లను బుక్ చేసుకుంటున్నాయని పట్నా విమానాశ్రయం గ్లోబల్ ఫ్లైట్ సర్వీసెస్ మేనేజర్ దేవేంద్ర కుమార్ తెలిపారు. ఈసారి బిహార్ ఎన్నికల ప్రచారంలో హెలికాప్టర్ల సంఖ్య పెరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే, ఈసారి బిహార్‌లో ప్రతిరోజూ రెండు- మూడు రెట్లు ఎక్కువ హెలికాప్టర్లు ఎగురుతాయని వెల్లడించారు.

# 'పన్నుల తగ్గింపునకు హర్షదాయకం

- నరేంద్ర మోడీకి పాలాభిషేకం

**టి మీడియా, సెప్టెంబర్ 8,ఎండపల్లి :**



జీఎస్టీ తగ్గించడాన్ని హర్షిస్తూ ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావు హన్మాంతారావు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు,ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రావు హన్మంత రావు,కొమ్ము రాంబాబు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పన్ను మినహాయింపు ఈ నెల 21వ తేదీ నుండి వర్తిస్తుందని వస్తువుల పైన రైతులకు పేద,బడుగు,బలహీన,మధ్య తరగతి వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసరసరుకులు, బీమా,వ్యవసాయ పనిముట్లు,ట్రాక్టర్లు వంటి వాటిపై జీఎస్టీ తగ్గించడం హర్షించదగ్గ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 7,500కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పైన భారం పడుతుందని ఆర్థికశాఖ మంత్రి అనడం హేయమని ప్రజాల పక్షం ఉన్నట్లు అయితే ప్రోత్సహించాలని ప్రజలకు మీరు ఇచ్చే పథకాలు సబ్సిడీ లు ఎంతవరకు అందిస్తున్నారు అని మీరు ఇచ్చే ఇందిరమ్మ గృహాలకు వాడే ఇనుము, సిమెంట్ కు సైతం వాటి పైన పన్ను తగ్గిందని బీజేపీ పార్టీ ఎప్పుడు ప్రజాపక్షం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎండపల్లి మండల ప్రధాన కార్యదర్శి పొన్నం నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గోపినవేణిగంగాచలం,వ్యాల్ల పున్నం రెడ్డి, మండల కార్యదర్శి మామిడిపల్లిరమేష్, శాలివాహన, ఎనగంటిరమేష్, యాదవ్, ఓబీసీ మోర్చ ఎండపల్లి మండల అధ్యక్షుడు అమరగొండ దివాకర్ గౌడ్,ఎండపల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడు జక్కుల సాగర్,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం రమేష్ భూత్ అధ్యక్షుడు గంధం నారాయణ, బీజేపీ కార్యకర్తలు వడుకాపురం ప్రశాంత్, కాశ నరేష్ విశ్వకర్మ, నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రజల కోసమే మూసీనది ప్రక్షాళన

(మొదటిపేజీ తరువాయి...)

కొందరు అడ్డుకుంటున్నారన్న సీఎం కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఇలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**గోదావరి జలాలకు మూలం ఎల్లంపల్లి**

రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. కడుపులో విషం పెట్టుకుని అభివృద్ధిని అడ్డుకోవద్దని పరోక్షంగా విపక్షాలకు సూచించారు. ప్రస్తుతం జంట జలాశయాల వల్లే హైదరాబాద్‌కు తాగునీరు అందుతోందని, గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే దానికి మూలం ఎల్లంపల్లి ప్రాజెక్టే అని రేవంత్? రెడ్డి తెలిపారు. దిల్లీ ప్రభుత్వం యమునా నది ప్రక్షాళన, గుజరాత్?లో సబర్మతీ నది ప్రక్షాళన చేసినపుడు హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళన ఎందుకు చేసుకోకూడదో చెప్పాలని బీజేపీని సీఎం రేవంత్?రెడ్డి ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని అక్కసుతో ప్రతిపక్షాలు ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా తమ ప్రభుత్వం వాళ్లను తిప్పి కొడుతుందని స్పష్టం చేశారు. బుద్వేల్ ప్రాంతం హైదరాబాద్‌కు గేట్ వే ఆఫ్ లాంటిదని అభిప్రాయపడ్డారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు ప్రణాళికలు చేశారు కాబట్టే హైదరాబాద్‌కు గొప్ప పేరు వచ్చిందని, 10 ఏళ్లలో హైదరాబాద్‌ను ప్రపంచంలో గొప్ప నగరంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో అప్పటి వరకు వానలే

(మొదటిపేజీ తరువాయి...)

సూచనలున్నాయని చెప్పింది. బుధవారం భూపాలపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని వెల్లడించింది. గురువారం భూపాలపల్లి, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని.. శుక్రవారం జగిత్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా గడిచిన 24గంటల్లో పలుజిల్లాల్లో వర్షాలు కురిశాయి. హన్మకొండ జిల్లా దామెరలో 6.4, వరంగల్ జిల్లా పైడిపల్లిలో 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ తెలిపింది.